Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
14-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 114

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## ఏపీఎల్‌కు గ్రీన్ రేషన్ కార్డులు

దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారికి జారీ

తెల్ల రేషన్ కార్డు స్థానంలో 3 రంగుల స్మార్ట్‌కార్డు

వచ్చే నెల నుంచి చిప్‌తో కూడిన కార్డుల పంపిణీ

సన్న బియ్యం పంపిణీ మే నెల నుంచే..

పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

2లో

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

22న జెఎసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం

పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్

తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ

భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం

ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఎసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

- మిగతా 2వ పేజీలో

కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు..

## చర్చకు రావాలి

కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు

బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే

కాంగ్రెస్ పాలనలో చేసినన్నీ పాలసీలు ఎవరూ చేయలే : సీఎం రేవంత్‌రెడ్డి

## విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

విద్యుత్ సంస్కరణలతో గాడిలో పెట్టా


ప్రపంచబ్యాంక్ జీతగాడని ఎదెదేవా చేసారు

అయినా ముందుచూపుతో మిగులు విద్యుత్ సాధించా

సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక

విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు

2లో



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు.



## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

సమావేవాలు ముగిసేవరకు వేటు

జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు

దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క

ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు.

# సభ అందరిదీ.. మీ సొంతం కాదు

స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు

అసెంబ్లీలో దుమారం

బేషరతు క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్

గందరగోళం మధ్య సభ 15 నిముషాలు వాయిదా



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యే జగదీశ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అని వ్యాఖ్యానించారు.

2లో

# నేడు జనసేన విజయకేతన సభ

భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు

దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

- మిగతా 2వ పేజీలో



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతులు ఆనందంగా ఉండేలా పథకాల అమలు

సీతారామ ప్రాజెక్టుతో 3లక్షల ఎకరాలకు సాగునీరు


మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

2లో



## నేడు జనసేన విజయకేతన సభ

కాకినాడ: జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి




కల్పిస్తున్నారు. ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటి మెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణ యించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా బేతుపల్లి, లంకాసాగర్ ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు చేరనున్నాయి. అలాగే, శ్రీరామ చంద్రుని కృపతో కొద్ది నెలల్లోనే గోదావరి జలాలను సాగు కోసం వినియోగించగలమని తెలిపారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య కోసం పిల్లలు స్కూల్స్‌కు సులభంగా వెళ్లగలిగే పరిస్థితి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'పంటలు లాభసాటిగా ఉండేలా హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలి. హార్టికల్చర్ చేయలేని స్థితిలో ఉంటే వరి పండించండి' అని సూచించారు. ఫామాయిల్ ధర గతంలో రూ.1200గా ఉండేదని, ప్రస్తుతం అది రూ.20,800కి పెరిగిందని తెలిపారు. అలాగే, ఉగాది నాటికి ఖమ్మం జిల్లాలోని కల్లూరు గూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఖమ్మం నుంచి రాజమండ్రికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగస్టు 15నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. 'నా మొట్ట మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి అభివృద్ధిలో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమవేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

## విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ ఆప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు

## ఏపీఎల్‌కు గ్రీన్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్నవారితోపాటు దారిద్యరేఖకు ఎగువన (ఏపీఎల్) ఉన్నవారికి కూడా రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్‌కార్డులపై సబ్సిడీతో కూడిన ఎలాంటి సరుకుల సరఫరా ఉండదు. వారికి సన్నబియ్యాన్ని ఇవ్వాలని భావిస్తున్నా.. బియ్యం సేకరణ ధర, నిర్వహణ చార్జీలను కలిపి రేషన్ షాపుల్లో విక్రయించాలని యోచిస్తోంది. ఈ అంశాన్ని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన మీడియాకు చెప్పారు. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డులను మూడు రంగుల్లో జారీచేయాలని, గులాబీ కార్డులను గ్రీన్‌కార్డులుగా మార్చాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఏపీఎల్‌కు ఇచ్చే కార్డులు ప్రస్తుతానికి గుర్తింపుకార్డులుగా మాత్రమే ఉపయోగపడతా యని అన్నారు.

## సభ అందరిదీ.. మీ సొంతం కాదు

సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. ఈ క్రమంలో దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే బిఆర్ఎస్‌కు పడదని, అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని అధికార పార్టీ సభ్యులు గట్టిగా డిమాండ్ చేసారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభరు 15 నిముషాలు వాయిదా వేశారు. అంతకుముందు మంత్రి కోమటి రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య కాసేపు మాటల తూటాలు పేలాయి. పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్..ఇవాళ కాంగ్రెస్‌ను తప్పుపడుతోందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ, రైతుభరోసాపై ప్రభుత్వం విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు.రైతు భరోసా ఎప్పుడిచ్చారు,రుణమాఫీ ఎక్కడ చేశారు. ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చారు. గవర్నర్ 36 నిమిషాల ప్రసంగంలో 360 అబద్దాలు చెప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేయడం మానుకోవాలని జగదీష్ రెడ్డి సూచించారు.జగదీష్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. దళితుడిని సీఎం చేస్తామని బీఆర్ఎస్ చేసిందా? మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిందా? ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పూర్తి చేసినవేనన్నారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తాం. మీరు పదేళ్లలో చేయలేనిది.

# 15 నుంచి ఒంటిపూట బడులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.



# మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతకరం

## స్పీకర్‌ను అవమాననించారంటూ ఆందోళన

## క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సభ మీ సొంతం కాదంటూ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం రచ్చకు దారి తీసింది. ఈ క్రమంలో మంత్రులు సభాపతితో భేటీ అయ్యారు. జగదీష్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని అందరూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ చైర్‌కు కొన్ని అధికారాలు ఉంటాయని, దీనిపై సీరియస్ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకుని జగదీష్ రెడ్డి స్పీకర్‌ను బెదిరిస్తున్నారని.. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఏడాదిలో ఏం చేయాలో చేసి తమ సత్తా చూపించామన్నారు. ఏం చేయబోతున్నమో కూడా చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకపోతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతామన్నారు. నిన్న ముఖ్యమంత్రి అక్షింతలు వేయడం.. ఈరోజు సభలో కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, 'సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ అని' జగదీష్ రెడ్డి అన్నారని, మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ పదం కాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీయదని.. సభను ఎందుకు వాయిదా వేశారో తెలీదని అన్నారు. కాంగ్రెస్ డిపెన్స్‌లో పడిందని, స్పీకర్‌ను కలిశామని, రికార్డు తీయాలని అడిగామన్నారు. దళితుడుని అగౌరవం పరిచే విధంగా జగదీష్ రెడ్డి మాట్లాడలేదన్నారు. 15 నిమిషాల అయినా వీడియో రికార్డు స్పీకర్ తెప్పించలేదని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని హరీష్ రావు అన్నారు.

## సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయం: హరీష్ రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు.

# ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

## అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం

## గాంధీ కుటుంబంలో నాకుమంచి అనుబంధం..

## దానిని ఎవరి కోసం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు



253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజలు ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కావాలనే కాంగ్రెస్ నాయకుల రాద్ధాంతం

### జగదీశ్‌రెడ్డి మాటలను వక్రీకరించే యత్నం : తలసాని

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీలో అందరికి సమాన హక్కులు ఉంటాయన్న జగదీశ్‌రెడ్డి మాటలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరిస్తూ, అనవసర రాద్ధాంతానికి తెర తీస్తున్నారని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ సభ్యులే స్పీకర్‌ను అవమానించినట్లుగా మాట్లాడుతున్నారని, ఆ పార్టీ నేతల మాటలు విచిత్రంగా ఉన్నాయని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. స్పీకర్ అంటే తమకు అపారమైన గౌరవం ఉందన్నారు. కేసీఆర్‌కు ఛాంబర్ లేకుండా చేసినా తాము భరించామని.. పీఏసీ చైర్మన్ మాకు వచ్చేదైనా వారే గుంజుకున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ స్ట్రెచర్‌పై ఉన్నారని, మార్చురీకి వెళ్తారని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఎదుటివారి చావు కోరుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. గడ్డం ప్రసాద్ గౌరవప్రదమైన పోస్టులో ఉన్నారన్నారు. ఆయనను వ్యక్తిగా చూశామని, ఆయన కులం, మతం చూడలేదన్నారు. తాము సభకు రావొద్దని అనుకుంటున్నారా?.. చెబితే తాము ఆలోచిస్తామన్నారు. ఆ తర్వాత మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడారు. సభలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారని, సభలో అందరూ సమానమే అందరికీ సమాన హక్కులు ఉంటాయన్నారు. తాము స్పీకర్‌ని అమానించలేదన్నారు. నిన్న రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను డైవర్ట్ చెయ్యడానికి ఇవన్నీ మాట్లాడుతున్నారన్నారు. రైతులకి ఇచ్చిన హామీలు ఏమి అమలు చేశారు.. హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించినందుకు మా గొంతు నొక్కాలని చూస్తున్నారన్నారు.

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది.


# అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం


## బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు


## సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు

## సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం. కేటీఆర్ హుందగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్ కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల







కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్‌రావు మాటలు : బీర్ల ఐల్లయ్య హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

**సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి**

ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు.


**రేవంత్ అలా మాట్లాడటం సబబు కాదు : గంగుల కమలాకర్**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పట్ల సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు కరెక్టు అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. '2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు.

# జనాభా పెరుగుదల...దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి.హోళీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు.

దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి




మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతోజనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరీ సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే

చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు.ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా

నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభివృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన వియరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకతను డిఎంకె వీడాలి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సమయం చూసి బుద్ధి చెప్పకపోతే నష్టపోయేది మనమేనని గుర్తించాలి.

## ఎడిటోరియల్



# దేశవ్యాప్తంగా హోళీ వేడుకలు

### వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు

హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.హోలీ రోజున రంగులు పూసుకోవడంతో బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. హిందూ పురాణాల ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఈ ఉత్సావాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు, పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వలన స్నేహబంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలా మంది నమ్మకం.అయితే ఈ రంగుల పండుగలో వినోదాలతో పాటు ఆనందమయ హోలీ జరుపుకోవాలంటే కొన్ని విషయాల్లో జాగ్రత్తలతో పాటు అప్రమత్తత అవసరమని వైద్యులు చెబుతున్నారు. ఈ నెల 14 హోలీ సందర్భంగా సెలవు దినం కావడం మరుసటి రోజు శనివారం ఆదివారం కావడంతో హోలీతో పాటు మూడు రోజులు తమ సొంత ఊర్లలో ఆనందగా గడిపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో బస్సులు, రైళ్ళకు టికెట్లకు రద్దీ పెరిగింది. మరి కొందరు సొంత వాహనాల ద్వార ఊర్లకు సిద్ధమౌతుంటే మరి కొందరు ప్రైవేటు వాహనాలను అ÷-దదెకు తీసుకుని ఊర్లకు వెళ్లేందుకు సిద్ధ పడుతున్నారు.

# కామదహనంపై తమిళుల వింత ఆచారం

### మధురలో ప్రత్యేక పూజలు

మనిషిని మహనీయుడిగా మార్చే మహ 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషి మనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహనీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తర ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శు ద్ధ పూర్ణిమ నాడు 'హోళీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మధుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు. అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.

(ఆధ్యాత్మిక చింతన)

# భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

### హోళీపండగకు ప్రత్యేక స్థానం

హైదరాబాద్,మార్చి13(ఆర్ఎన్ఎ): హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శు క్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.



# హోళీ పండగకు రకరకాల ఆచారాలు

### రంగులు చల్లుకోవడలో ఆనందం.. కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు

### రంగులు చల్లుకోవడలో ఆనందం,,కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు

వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోలీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోలీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

# బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

## విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మమేకమై ఉండాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** లార్డ్స్ బడంగ్పేట్ వినాయక హిల్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన స్కూల్ వార్షికోత్సవ వేడుకలు రిథమ్ 2025. లార్డ్స్ విద్యా సంస్థలు మొదలుకొని 20 సంవత్సరాలు ముగించుకున్న శుభ తరుణంలో లార్డ్స్ యాజమాన్యం, చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, లార్డ్స్ డైరెక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సీఈఆర్టీ మెంబర్, సైకాలజిస్ట్ అయిన సిహెచ్ శేషు మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలను పెంచే విధానం గూర్చి తల్లిదండ్రులకు సూచనలు తెలుపుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మమేకమై పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ సుధాకర్ బండారి మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టికారంతో కూడిన ఆహారంతో పాటు వారిని ఎల్లవేళలా కనిపెడుతూ మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉంచేలా చూడాలని సూచించారు. లార్డ్స్ చైర్మన్ సిద్ధల బీరప్ప మాట్లాడుతూ స్కూల్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే 300 మంది విద్యార్థులకు పై అడ్మిషన్స్ అయ్యాయని, లార్డ్స్ స్కూల్ ఎంచుకున్నందుకు అందరి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ విద్యాసంస్థల ప్రారంభం 300 మంది విద్యార్థులతో మొదలై నేడు పది బ్రాంచ్ లకు విస్తరించి పదివేల మంది మధ్యతరగతి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతోషించారు. ఈ విజయానికి కారణమైన అన్ని బ్రాంచీల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలల్లో ఉన్నతమైన విద్యతోపాటు మంచి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు, కరాటే, కాలిగ్రఫీ వంటి శిక్షణలు కూడా పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి నడవడి నేటి కాలంలో పోటీ పడే తత్వం పెంపొందించడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారు ఇందుకు తల్లిదండ్రుల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అయోధ్య చారి మాట్లాడుతూ మధ్యతరగతి పిల్లలకు మంచి విద్యతోపాటు అన్ని రంగాలలో ఎదిగేలా తీర్చిదిద్దుతున్న లార్డ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి, మాజీ కార్పొరేటర్ దీపికా శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ యాదగిరి గౌడ్, బిజెపి ఆర్ఆర్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ శివారెడ్డి, లార్డ్స్ వెల్విషర్ పురుషోత్తం రెడ్డి, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ సతీష్ కుమార్, వినాయక హిల్స్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్, ఇన్చార్జెస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వినూత్న కార్యక్రమాన్ని వీక్షించి పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.



## మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటిపన్నులను వెంటనే తగ్గించాలని భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సిడిఎంఎ కమిషనర్ కి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటిపన్నులను వెంటనే తగ్గించాలని భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి చేయడం జరిగింది. బిజెపి నాయకుల విజ్ఞప్తిపై మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో పెరిగిన ఇంటి పన్నుల విషయంపై ఎంక్వయిరీ చేపిస్తానని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడ లేని విధంగా భారీగా పెంచిన ఇంటి పన్నులను కట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పక్కనే ఉన్న బడంగ్పేట్ కార్పొరేషన్ మరియు జిహెచ్ఎంసి లో లేని టాక్స్ లు మీర్పేట్ కార్పొరేషన్ లో విధించడం ఎంతవరకు న్యాయమని ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఇట్టి విషయంపై భారతీయ జనతా పార్టీ ప్రజల కోరిక మేరకు పెంచిన ఇంటి టాక్స్ లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెంచిన ఇంటి టాక్స్ లను తగించేంతవరకు ప్రజల పక్షాన మిర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు పెద్ద సంఖ్యలో ధర్నా కార్యక్రమం చేపడతామని భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు స్థూల ప్రభాకర్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ధ్యాసాని తిరుపతి రెడ్డి, మీర్పేట్ బిజెపి ఉపాధ్యక్షులు బచ్చనమోని కాశీరాం యాదవ్ పాల్గొన్నారు.



## ఖమ్మంలో ఘనంగా కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** కుమ్మరి ఆడపడుచు తొలి తెలుగు కవయిత్రి కుమ్మర మొల్లమాంబ 585 వ జయంతి సంధర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రం లో శనగరపు ఉపేందర్ నివాసంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వేసవి తాపం ఉండటంతో ప్రజలకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డాక్టర్ పద్మ శ్రీ దరిపల్లి వనజీవి రామయ్య కార్పొరేటర్ కన్నం వైష్ణవి సంఘం గౌరవ సలహాదారుడు సిలివేరు జనార్ధన్ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు జిల్లా ప్రధానకార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్ యూత్ అధ్యక్షులు దరిపల్లి వీరబాబు కోశాధికారి చలిగంటి బిక్షం కొణిజర్ల మండల అధ్యక్షులు పరుశురాములు డాక్టర్ హేమవరపు మహేష్ డేర్ విద్యాసంస్థల అధినేత దరిపల్లి కిరణ్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మీడియా ఎడిటింగ్ దరిపల్లి మహేష్ ప్రముఖ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ బాణాల లక్ష్మణ్ నాళ్ళం సతీష్ గౌరవ సలహాదారు కుడారపు సూరిబాబు రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు మల్లెల బిక్షపతి గౌరవ సలహాదారులు మొగిలిచర్ల భద్రయ్య శనగారపు ఉపేందర్ ఊట్కూరు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఇన్చార్జ్ భరత్ దీక్షిత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కొలను శంకర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఇంచార్జ్ భరత్ దీక్షిత్ ని హెూలీ పండుగ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్పొరేటర్ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, మరీ గోపాల్, కల్లెం వెంకట్ రెడ్డి, పోరెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కేతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలోని కేతేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లి మండలంలోని కేతెపల్లి, మేళ్ళవాయి గ్రామాలలో ప్రజా పోరు బాటలో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గురువారం కేతేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు తెలిపారు. వృద్ధులు మండల కేంద్రానికి పోతే బస్సు సౌకర్యం లేక నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని వారన్నారు తక్షణమే దేవరకొండ డిపో మేనేజర్ స్పందించి కచ్చితంగా కేతేపల్లి గ్రామానికి బస్సులు వచ్చే విధంగా చూడాలని డిపో మేనేజర్ ని కలుస్తామని తెలిపారు కేతపల్లి నుండి పస్నూరు వరకు తారు రోడ్డు నిర్మించాలని కేతపల్లి నుండి గట్లమల్లెపల్లి వరకు తారు రోడ్లు నిర్మిస్తే రవాణా వ్యవస్థ రాకపోకలకు మెరుగుపడుతుందని ఆయన అన్నారు మేళ్లవాయి గ్రామంలో సుమారు 20 ఏళ్ల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి ఆక్రమించుకున్న 120 ఇంటి ప్లాట్లలో గతంలో ఇండ్లు నిర్మించుకున్నారు దాని ద్వారా గ్రామ పంచాయతీ ఇంటి పన్ను వసూలు చేస్తున్నదే తప్ప ఇంటి పట్టాలు ఇవ్వడం అధికారులు మరిచారని తక్షణమే పట్టాలు లేని ఇండ్లకు అన్నిటికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని ఆయన అన్నారు. మేల్లవాయి నుండి తుమ్మలపల్లి వరకు తారు రోడ్డు వెయ్యాలి అని ఆయన అన్నారు. అధికారులు పరిశీలించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో ప్రజాసమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని వారు తెలిపారు ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తి లింగం, కొమ్ము లక్ష్మయ్య, పలేట్టి వెంకటయ్య, సైదులు వెంకటయ్య, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 18 న పశువుల సంత తై బజార్ బహిరంగ వేలం: సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు గ్రామ పంచాయతీ 2025 -26 సంవత్సరం పశువుల సంత మరియు తైబజార్ ప్రతి గురువారం నిర్వహించే హక్కును బహిరంగ వేలం ద్వారా మార్చ్ 18 మంగళవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు బహిరంగ వేలం నిర్వహించబడును అని గ్రామ పంచాయతీ కార్యదర్శి పి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు..అనంతరం ఆయన మాట్లాడుతూ..వెలములో పాల్గొనేవారు గ్రామ పంచాయతీ కి ఎలాంటి బాకి వుండకూడదు అని, వెలములో పాల్గొనేవారు సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పశువుల సంతకు 80 వేలు, తైబజార్ కు 40 వేలు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ మునుగోడు పేరు మీద డిడి లు తీసి గ్రామ పంచాయతీలో దాఖలు చేయాలని తెలిపారు. పాటాధారుని యొక్క ఫోటో గ్రామ పంచాయతీ లో ఇచ్చి రశీదు పొందాలన్నారు.వెలము పాటకు కట్టిన డిపాజిట్ ఒకే ఒక పాటకు మాత్రమే చెల్లడం జరుగుతుందన్నారు..పశువుల సంత పాటలో పాల్గొనేవారు 2025 సంవత్సరములో తహసిల్దార్ నుండి పొందిన 5 లక్షల సాల్వెన్సి సర్టిఫికెట్ లేదా గ్రామ పంచాయతీ జారీచేసిన వాల్యేషన్ ధ్రువపత్రము గ్రామ పంచాయతీలో ఒరిజనల్ పత్రాలు ఇవ్వలన్నారు.కాంట్రాక్టు కాలపరిమితి ఏప్రిల్ 01 2025 నుండి 31 మార్చ్ 2026 వరకు ముగించడం జరుగుతుందని ,పాల్గొనేవారు 17 వ తారీకు న దరఖాస్తు చేసుకోవాలన్నారు..



## మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ దానధర్మాలు చేయాలి: ఖురేషి ఫౌండేషన్ చైర్మన్ ఖురేషి




**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ దానధర్మాలు నిర్వహించాలని ఖురేషి ఫౌండేషన్ చైర్మన్అల్ ఖురైష్ అన్నారు గురువారం జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో హిందూ ముస్లిం నిరుపేదలకు దాదాపుగా ఎనిమిది వందల ఆహార కిట్లను వారు అందజేశారు ఈ సందర్భంగా అబ్దుల్ కురిసి మాట్లాడుతూ జీవితంలో మానవ ధర్మంతో పాటు పేదలకు సహాయం చేయాలని తమ సంపాదనలో ఉన్న సగభాగం నిరుపేదలు ఖర్చు చేయాలని ఆయన తెలిపారు అలాంటప్పుడే తమ జీవితానికి ఆవేక్షిత ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖురేషి అల్ ఖురైష్ వెల్ఫేర్ సొసైటీ నుండి. చైర్మన్ ఆదిల్ అల్ ఖురాషి.ప్అల్ ఖురైష్ వెల్ఫేర్ సొసైటీ నుండి. చైర్మన్ ఆదిల్ అల్ ఖురాషి.ప్రైజెంటాబ్దుల్ ఎలా ఖురైషి. సెక్రటరీ ఖురైషి తదితరులు పాల్గొన్నారు

## నారాయణపూర్ గ్రామ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 13(క్రైమ్ మిర్రర్):** హెూలీ పండుగను పురస్కరించుకుని సంస్థాన్ నారాయణపూర్ గ్రామ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నారాయణపూర్ గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుక జరుపుకోవాలని అభిలాషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూలీ నిర్వహించుకోవాలని అన్నారు.





## మునుగోడు నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు

**నాంపల్లి మాజీ యం పి పి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతులు**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను నింపాలని కోరుకుంటున్నాము. సత్సంగతి, శుభాభివృద్ధి, సంతోషాలతో మీరు మీ లక్ష్యాలతో మరొక మెట్టు ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నాను. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా, అలాంటి అంతరాలు లేకుండా ఈ హోలీ పండగను ప్రజలందరు ఆనందంగా జరుపుకోవాలి అని కోరుకుంటూ మునుగోడు నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వకంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

## ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్



**మద్దూర్, మార్చి 13 (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో గురువారం రోజు తాహసిల్దార్ మహేష్ కుమార్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో బియ్యం మొదలగు సర్కులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం అక్కడే తాసిల్దార్ తో కలుపుకొని సిబ్బంది పాఠశాల సిబ్బంది అక్కడే అందరూ కూర్చొని విద్యార్థులతో పాటు భోజనం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజు ఏ విధంగా భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను ఆకస్మికంగా అర్ధరాత్రి తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమీషనర్

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో :**రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రాంతం యందు రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ వచ్చి నివసిస్తూ సింగరేణిలో ఫర్టిలైజర్ లో ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యందు పనిచేస్తూ జీవిస్తారు ఇక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉంటారు కాబట్టి వారి యొక్క జీవనశైలి అనేది వేరువేరుగా ప్రత్యేకంగా కొనసాగుతూ ఉంటుంది అంతేకాకుండా వేర్వేరు రాష్ట్రాలు ఒడిశా బీహార్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ చతిస్గడ్ మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనులు చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి గౌరవ రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబటి కిషోర్ ఝా ఐపీఎస్ డిఐజి రాత్రి సమయంలో సుమారు 12 గంటల సమయంలో అర్ధరాత్రి సిబ్బందితో యుక్తంగా సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్, సేవన్ ఎల్ పి, 5 ఇంక్లైన్ ఏరియా సి ఎస్ పి ఏరియాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ చేయడం జరిగింది. ఈ ప్రదేశాలలో బొగ్గును అక్రమంగా తీసుకోవడం గంజాయిని సేవించడం దొంగిలించడం ఇనుప వస్తువులను సింగరేణి సంబంధించిన వాటిని దొంగిలించడం లాంటి చేస్తూ ఉంటారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం సిపి డీసీపీ పెద్దపల్లి సార్ గోదావరిఖని ఏసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. స్వయంగా తిరిగి ఇక్కడ ప్రాంతాల గురించి అడిగి తెలుసుకుని ఇక్కడ జరిగే చట్టావ్యతిరేకమైన చర్యల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించినైనది. సిపి రామగుండం గారి వెంట పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్ గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ గారు సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్ లింగమూర్తి గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిబ్బంది స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యమేలుతున్న "అవినీతి"

- న్యాయ స్థానాల తీర్పులను అమలు చేయని అధికారులు
- చట్టాల ఉల్లంఘనే వారి లక్ష్యం
- గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టరేట్ వరకూ అంతా నిర్లక్ష్యమే....?
- అంతా అవినీతి మయమే...??
- నిరుపేదలు నిలువు దోపిడీకి గురవుతున్నా
- నిర్లక్ష్యం వీడని జిల్లా అధికార యంత్రాంగం
- ప్రభుత్వంతో కలిసి ఉన్న ఉద్యమకారుల పోరాటానికే న్యాయం జరుగడం లేదు
- సామాన్యులకు ఇక దిక్కెక్కడిది
- అనేక ఆరోపణలతో – ఆవేదన వ్యక్తం చేసిన తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు "చుక్క గంగారెడ్డి"








**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జిల్లా వ్యాప్తంగా అవినీతే రాజ్యమేలుతుందని ప్రముఖ ఉద్యమ కారుడు, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అధికారులంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును, వారి అవినీతికి అద్దం పడుతున్న తీరును ఆయన విలేఖరులకు వివరించారు.ఏకంగా జిల్లా ఉన్నతాధికారులే న్యాయస్థానాల తీర్పులను కూడా గౌరవించడం లేదన్నారు. వాటిని అమలు చేయడం లేదన్నారు. డబ్బులు వెదజల్లిన వారికి మాత్రం క్షణాల్లో, గంటల్లోనే కావలసిన పత్రాలు అన్నీ జిల్లా ఉన్నతాధికారులు జారీ చేస్తున్నారని ఆరోపించారు.న్యాయస్థానాల జడ్జిమెంట్లను,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను, సమాచార హక్కు చట్టాన్ని, సమాచార కమీషన్ తీర్పులను కూడా ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఏ కార్యాలయంలో చూసినా అంతా అవినీతే, అంతా నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనబడుతుందన్నారు. "పైసలు ఉన్నోడిదే రాజ్యం అన్నట్లు జిల్లా వ్యాప్తంగా పాలనా వ్యవస్థ కొనసాగుతుందన్నారు." బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై గత డిసెంబర్ 6న "లోకాయుక్త" న్యాయస్థానం నుండి తీర్పు వెలువడిందన్నారు. బాధ్యులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రత్యక్షంగా నిధుల దుర్వినియోగాన్ని పరిశీలించి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ను లోకాయుక్త ఆదేశించినా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.సుమారు వంద రోజులు కావస్తున్నా... ఋజువైన నిధుల దుర్వినియోగం పై, లోకాయుక్త జడ్జిమెంట్ పై జిల్లా కలెక్టర్ కూడా చర్యలు తీసుకోక పోవడం శోషనీయం అన్నారు.ఇందులో పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో అనేక మంది అధికారులు కూడా బాధ్యులుగా ఉన్నారని తెలిపారు. న్యాయస్థానం తీర్పు ప్రకారం వారందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. కోట్ల కొద్ది ప్రజా ధనం విచ్చల విడిగా దుర్వినియోగం అయితే కూడా ఈ జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు.బుగ్గారం మండలం గోపులాపూర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ద్వారా మద్యం దళారులు విచ్చల విడిగా నిత్యం వేలాదిగా, నెలకు లక్షల్లో, ఏడాదికి కోట్లల్లో... పేద, మధ్య తరగతి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. అనేక ఫిర్యాదులు చేసినా జిల్లా కలెక్టరేట్ వరకు ఉన్నతాధికారులు కూడా చర్యలు తీసుకోకపోవడం చాలా బాధా కరం, విచారకరం అన్నారు. గత అక్టోబర్ 28న, నవంబర్ 4న, ఆ తర్వాత మరోసారి స్వయంగాజిల్లా కలెక్టర్ ను కలిసి ప్రజా వాణిలో పిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన జిల్లా అధికార యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు.కల్తీ మద్యం, నాసిరకం మద్యం ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం పై స్వయంగా జిల్లా కలెక్టర్ కు, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా చర్యలు లేవంటే.... ఇక జిల్లాలో ఎలాంటి పాలన కొనసాగుతోందో... చెప్పకనే చెబుతోందన్నారు.ఒక సీనియర్ ఉద్యమ కారున్ని, సీనియర్ జర్నలిస్ట్ ను, ఉద్యమాల రథసారథి అయిన ప్రొఫెసర్ యం.కోదండరాం స్థాపించి, ప్రభుత్వంతో కలిసి ఉన్న తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు గా తాను చేస్తున్న న్యాయ పోరాటాల పరిస్థితే ఇలా ఉందంటే.... ఇక సామాన్య ప్రజల, సామాన్య బాధితుల సమస్యల పట్ల ప్రభుత్వ పాలన తీరు ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన విషయమేనని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో కలిసి ఉన్న ఉద్యమ కారుల పోరాటానికే న్యాయం చేయని జిల్లా అధికార యంత్రాంగం ఇక సామాన్యులకు ఏమి న్యాయం చేస్తుందని ఆయన పలు అనుమానాలను, పలు ఆరోపణలను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా పాలనా యంత్రాంగం వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోక పోతే ప్రజలందరినీ ఏకం చేసి నిరసనలతో కూడిన ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామన్నారు.అవినీతి – అక్రమాల పాలన అంతం కోసం, జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడడం కోసం రాబోయే జిల్లా కలెక్టర్ ప్రజావాణి లలో "అర్ధ నగ్న ప్రదర్శనలతో" కూడిన ఉద్యమాలు ప్రారంభం చేస్తామని ఆయన హెచ్చరించారు. జి.పి. నిధుల దుర్వినియోగం, గోపులాపూర్ వైన్స్ లో జరుగుతున్న మద్యం దళారుల దోపిడీలో రాజకీయ నాయకుల హస్తం కూడా ఉందని తెలిసిందన్నారు. వారి "హస్తం ఉన్నది గనుక నిజమే అయితే" రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పక తప్పదు అని చుక్క గంగారెడ్డి హెచ్చరించారు.

# గ్రామాలలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు



**చౌటుప్పల్, మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండలంలో స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బరాజు గౌడ్ అన్నారు. గురువారం స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని మణికంఠ కాలనీ, లింగోజిగూడెం, అంకిరెడ్డి గూడెం, పంతంగి, ఆరెగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాలలో 100 కెవిఎ 10 ట్రాన్స్‌ఫార్మర్‌లను నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో ఎక్కడ లేని విధంగా విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడి నియోజకవర్గానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకొచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు, గ్రామాలలోని ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రజలు, రైతులు తెలియజేశారు. అలాగే మండలంలోని కాట్రేవు, ధర్మోజిగూడెం, మసీదుగూడెం, స్వాములవారి లింగోటం, గుండ్లబావి గ్రామాలలో కూడా త్వరలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రారంభిస్తామని తెలిపారు. ముందస్తుగా వేసవికాలం దృష్ట్యా రైతులు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సురభి నర్సింహ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోగుదాల రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ డిఈ మల్లికార్జున్, ఏడిఈ పద్మ, చౌటుప్పల్ ఏఈ సతీష్ , నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, గుండు మల్లయ్య గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మాజీ కౌన్సిలర్లు బాబా షరీఫ్, బొంగు జంగయ్య గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, బండమీది మల్లేశం, బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, కేతరాజు అచ్చయ్య, రావుల స్వామి, మాజీ సర్పంచ్ లు జాల మల్లేష్, ఊదరి నరసింహ, ముద్ధం సుమిత్ర సత్తయ్య, దేప రాజు, గోపన్న మహేష్, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాట శంకరయ్య, సామ వెంకటరెడ్డి, పాలమాకుల నరసింహ, గుండు లక్ష్మణ్, బోయ అంబేద్కర్, గోశిక నరసింహ, గోశిక రవి, చిరిక అంజిరెడ్డి, పాక చిరంజీవి తూర్పుంటి రవి, బోయ వెంకట్, బద్దం నరేష్, కొంతం వెంకట్ రెడ్డి, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నగేష్, బండమీది వెంకటేశం, గుండు వెంకటేశం, చెరుకు లింగస్వామి గౌడ్, తొర్పునూరి రవి, కంచరకుంట్ల రామ్ రెడ్డి, ఎరుకల సాయి, చౌట లింగస్వామి, పాలమాకుల యాదయ్య, గుండు నరసింహ, బోయ యాదయ్య, బోయ ఆనంద్, బాతరాజు యాదయ్య, వెల్గ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని తీర్చాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

### 17,18 వ వార్డులో నెలకొన్న నీటి సమస్యను తీర్చాలి

**చౌటుప్పల్, మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల మున్సిపాలిటీలోని 17,18 వ వార్డుల్లో ఏర్పడ్డ నీటి ఎద్దడిని తీర్చాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి ని కలిసి కాలనీవాసులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీలో వారం రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని, దీనివల్ల నీరు సరిపోవటం లేదని, టాంకర్లను పెంచి మరింత నీటి సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసులు తెలియజేశారు. మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగినదని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసోజు యాదయ్య చారి, పబ్బు రవీందర్ గౌడ్, కొండే నరసింహ, మెట్టు రామచంద్రారెడ్డి, సామ జైపాల్ రెడ్డి, చీరిక దామోదర్ రెడ్డి, పబ్బు వినోద్ గౌడ్, సప్పిడి హరీష్ రెడ్డి, కరంటోతు సోను నాయక్, నర్సంశెట్టి రామకృష్ణ, సుభాష్, కొల్లి రామారావు, కృష్ణ, సప్పిడి వజ్రమ్మ, కురుమిద్దె నవ్య, మాధగోని వజ్రమ్మ, సబితా, జ్యోతి సరిత తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.



# పాఠశాలకు జీవం విద్యార్థులే...!

ఘనంగా పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం...!

అలరించిన విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు...!

ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన టీచర్స్..ఇంగ్లీష్ బోధన..!

విద్యార్థుల ఉజ్వల భవిష్యతు కు టీచర్స్ కృషికి తల్లిదండ్రులు చేయూతనివ్వాలి..!

ముఖ్య అతిథులు తహసీల్దార్ జయరాం,ఎంపీడీవో అనురాధ...!





క్రైమ్ మిర్రర్ /వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేనికీ తీసిపోరని అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ముఖ్య అతిథులు తహసీల్దార్ జయరాం,ఎంపీడీవో అనురాధ అన్నారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని పులు మామిడి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్కూల్ వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ జయరాం,ఎంపీడీఓ అనురాధ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో విషయ పరిజ్ఞానం అందించడం నిష్ణాతులైన ప్రభుత్వ టీచర్లకే సాధ్యమని తెలిపారు.రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తున్న వారిలో సర్కారు బడుల విద్యార్థులే ముందుంటారన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రులు కూడా చేయూతనివ్వాలని చెప్పారు.విద్యార్థులు కష్టపడి చదివితే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడతారన్నారు. నేటి యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, మంచి ఆలోచనలతో ముందుకెళ్ళి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.వందకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉండడం సంతోషకరమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన హెచ్ఎం వెంకటయ్య,ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు అభినందనలు తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దేనికీ తీసిపోరని అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని చెప్పారు.వచ్చే విద్యా సంవత్సరానికి ఇంకా ఎక్కువ మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించే విధంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య కృషి చేస్తా అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధనకు తోడు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందుతున్నాయని తెలిపారు. గ్రామస్తుల ప్రోత్సాహముంటే విద్యతో పాటు మంచి మంచి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శైలాజ్ బేగం,పాఠశాల స్థలదాత మురళీధర్,పిఆర్టియు అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు మల్లేశం,హనుమంతరావు,కిష్ట రెడ్డి,ఉపాధ్యాయులు గోపాల్, పూలమ్మ,విజయ,సుజాత,గ్రామస్తులు,తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యలగూడెం లో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



చౌటుప్పల్, మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ అంబేద్కర్ యువజన సంఘం పక్కన ఎస్వీ ల్యాబ్ సౌజన్యంతో, గ్రామపంచాయతీ నిధులతో నూతనంగా ఏర్పాటుచేసిన మంచి నీటి శుద్ధీకరణ యంత్రం (వాటర్ ఫిల్టర్) ప్రారంభోత్సవంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి లు ముఖ్య అతిథులుగా గురువారం పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, జిల్లా నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, ఎస్ వి ల్యాబ్ డీజిఎం హెచ్.ఆర్ కొడాలి అచ్యుత్, ఎస్ వి లాబ్ జిఎం శివరామకృష్ణ, గ్రామ సెక్రెటరీ జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్, మాజీ ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్, గడ్డం అశోక్, గుర్రం రాఘవేంద్ర, గుర్రం మోహన్ రెడ్డి, గడ్డం నరసింహ, జెల్లా పద్మ, ఎర్రగుంట సర్వయ్య, ఊదరి నరసింహ, ఎర్రగుంట నరసింహ, ఎర్రగుంట శంకర్, ఎర్రగుంట బాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.రి

# స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి....

అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ

స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలి



పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోమార్చి 13 : స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ లో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ, స్త్రీ నిధి బకాయిలను వెంటనే కట్టించాలని, ఈ ఆర్థిక సంవత్సరం ప్రతి పట్టణ / స్లం సమాఖ్యలు 100% రికవరీ సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా బోలోపేతం కావాలని తెలిపారు. అత్యధిక వడ్డీ రేట్లు ఉండే మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్దకు మహిళలు వెళ్లకుండా మహిళా సంఘాల ద్వారా స్త్రీ నిధి లోనే రుణాలు అందించాలని తెలిపారు. మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క రిసోర్స్ పర్సన్ బాకీ పడిన సభ్యురాలని సందర్శించి నోటీసులు ఇచ్చి రోజువారిగా రికవరీ వివరాలను రిపోర్ట్ చేయాలని అన్నారు.మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మహిళా సంఘాలలో చేరే వారి వయసు సడలించిందని ప్రస్తుతం 15 నుంచి 65 సంవత్సరాల వరకు మహిళ సంఘాలు చేరవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు .

## మార్చి 15 నుంచి ఏ.ఐ . ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన... విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాల పెంపు లక్ష్యం


ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి




పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్.బ్యూరోమార్చి -13 : మార్చి 15 నుంచి జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించామని, అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మార్చి 15 నుంచి ప్రారంభిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని అన్నారు.ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఏ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పి.ఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం కు సన్మానం

సిపిఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి



చౌటుప్పల్ మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను హైదరాబాద్ మగ్దూం భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ నాయకులతో కలిసి చౌటుప్పల్ మండలం సిపిఐ కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి నెల్లికంటి సత్యం ను శాలువాతో సన్మానించారు. అనంతరం పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో తేటతెల్లమైందని అన్నారు.

# ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు, మహిళల పట్ల మర్యాదగా ఉండాలి

సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం: పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా




పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోఎదుటివారికి ఇబ్బంది కలిగించకుండ , మహిళల పట్ల మర్యాదగా ఉంటూ సంప్రదాయ పద్ధతుల్లో హోలి జరుపుకుందామని రామగుండము పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిశోరే ఝా ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్దమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు రామగుండము పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వృద్ధులకు సేవ చేయడం అదృష్టం

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి**






**చౌటుప్పల్ మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** వృద్ధులకు స్వచ్ఛందంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరులోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో గల వృద్ధాశ్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సంచార వైద్య వాహనంతో ఎస్ బి ఎచ్ జిల్డ్ ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ... రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వృద్ధుల కోసం తమ సంచార వాహనంతో సుమారు 120 వైద్య శిబిరాలు నిర్వహించి, ఉచితంగా పరీక్షలు, మందులు అందజేసినట్లు వివరించారు. ఇది గ్రామీణ నిరుపేద వృద్ధులకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ, డాక్టర్ వై.అనిల్ రెడ్డి రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఈసీజీ తీసి, మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎచ్ జిల్డ్ ట్రస్ట్ చైర్మన్ డివి సురేష్ కుమార్, ట్రస్టీ ఆర్. స్వర్ణలత, అడ్వైజర్ ఎస్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ జిల్లా జిల్లా వైస్ చైర్మన్ దిడ్డీ బాలాజీ, డైరెక్టర్లు పి శ్రీనివాస్ రెడ్డి, కే ప్రభాకర్ రెడ్డి , జంపాల అంజయ్య,ఎస్ ఎన్ చారి, వృద్ధాశ్రమ మేనేజర్ ఐ పద్మ, సిస్టర్ వెంకమ్మ, లావణ్య, స్వచ్ఛంద సేవకులు ఎస్పి ఉపేందర్, స్పందన, రేణుక, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పేద గర్భిణీ కి అందని వైద్యం

**చౌటుప్పల్ మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** పేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో తెచ్చేందుకు కోట్లు కర్చు చేస్తుంది. విలువైన యంత్రాలను అందుబాటులో తెచ్చి వైద్యం అందిస్తుంది. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల పేదలకు వైద్యం అందని ద్రాక్ష గానే మారే ప్రమాదం ఏర్పడింది. ఇందుకు చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి సాక్ష్యంగా మారింది. జివాజీ సాత్విక అనే 9 నెలల గర్భిణీ ప్రసవం కోసం ఈనెల 13న చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తనకు ఆపరేషన్ ఉందని వెళ్లానని తెలిపారు. ఆస్పత్రిలో అన్ని విధాలుగా తనను చెకప్ చేసి ఆపరేషన్ థియేటర్ పంపించారని తెలిపారు. అంతకు ముందు రోజు మత్తు డాక్టర్ తనను ఫిజీషియన్ ఒపీనియన్ తీసుకురావాలని చెప్పారని తెలిపారు. మరల మార్చి 13న ఆసుపత్రికి వెళ్ళగా ఫిజీషియన్ ఒపీనియన్ కావాలని మళ్లీ అడిగారని అన్నారు. తాము పేదవాళ్లం అవడం వలన నల్గొండ, హైదరాబాద్ వెళ్ళలేని పరిస్థితి ఉందని తనకు ఇక్కడే ప్రసవం చేయాలని ప్రాధేయపడ్డానని తెలిపారు. కానీ హాస్పిటల్ వైద్యులు తనకు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉందని, బిపి ఎక్కువగా ఉందని చెబుతూ తనను బయటకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తనకు గుండెకు ప్రాబ్లం ఉందని రిస్క్ అవుతుందని అందువలన నల్గొండ కు కానీ హైదరాబాద్ కాని వెళ్లాలని చీటి రాసి ఇచ్చారని తెలిపారు. తాను కుటుంబ సభ్యులతో వెళ్లి డాక్టర్ ను ప్రాదేయపడుతుండగా అదే సమయంలో డ్యూటీలో ఉన్నటువంటి డాక్టర్ ప్లాట్లు, భూములు గురించి మాట్లాడుతూ తనను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక తాను తన అమ్మతో చౌటుప్పల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళగా అక్కడ ఉన్నటువంటి డాక్టర్ తనను పరీక్షించి 9 నెలలు నిండాయని వెంటనే ఆపరేషన్ చేయాలని అన్నారని తెలిపారు. తాము సరేనని ఆపరేషన్ కి ఒప్పుకోవడంతో డాక్టర్ తనకు ఆపరేషన్ చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చానని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ ద్వారా ప్రసవం సాధ్యమైనప్పుడు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రికి తనలాంటి ఎందరో పేద గర్భిణీలు వస్తుంటారని, వారిని తనలా ఇబ్బంది పెట్టకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి ఎబివిపీ మహేశ్వరం శాఖ డిమాండ్

**విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి**

**అసిస్టెంట్ ఎమ్మార్వో కు వినతిపత్రాన్ని సమర్పించిన ఏబీవీపి నాయకులు**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం నగర శాఖ ఆధ్వర్యంలో మహేశ్వరం నగర్ ఎం ఆర్ ఓ కార్యాలయం లో అసిస్టెంట్ ఎమ్మార్వోని కలిసి బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి వినతి పత్రన్ని అందజేశారు ఏబీవీపినాయకులు.ఈ సందర్భంగా ఏబీవీపీ మహేశ్వరం నగర శాఖ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని అలాగే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి,ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి, విశ్వవిద్యాలయాలకు బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాండ్ కేటాయించాలి మరియు టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు,లేనిపక్షంలో విద్యార్థులు యువత ఒకటై ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నగర కార్యకర్తలు సయిూద్, శ్రీకాంత్, సాయి కార్తీక్, పాల్గొన్నారు.

# మహిళల ఆత్మరక్షణకు కరాటే అవసరం

**మహిళలు తమ ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలీ శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్**

**రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత**




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఎల్ బి కే భరోసా షార్ట్ ఫిలిం డైరెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరోసా షార్ట్ ఫిలిం గ్రూప్ సభ్యులను నటులను ఆయన గురువారం నాడు అభినందించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కరాటే తో పాటు చదువులో కూడా విద్యార్థులు బాగా రాణించాలని తెలిపారు మహిళల రక్షణ కోసం షీ టీం మరియు పోలీసు యంత్రాంగం కూడా రక్షణ కల్పించే విధంగా ఎన్నో చర్యలు తీసుకుంటుందని నిందితులను పట్టుకుని జైలకు పంపడం కూడా జరిగిందని తెలిపారు మహిళలకు పోలీస్ అండగా అనుక్షణం ఉంటుందని అలాగే మహిళలు కరాటే ను కూడా తప్పకుండా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు ఇలాంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి వేనేంద్ర చారి షార్ట్ ఫిలిం నటులు భవ్య, దీరు, జంగయ్య, అనిల్ కుమార్, హరీష్, ఇంద్రసేన, గంగాధర్ ఫైటర్ మాస్టర్ శ్రీనివాస్ సత్యం తదితరులు పాల్గొన్నారు.




రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత



## క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత....

## జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్

**పెద్దపల్లి, జిల్లాక్రైమ్ మిర్రర్ బ్యూరోసుల్తానాబాద్, మార్చి -13:** పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లో అక్రమంగా తరలిస్తున్న 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ పక్క సమాచారంతో పెద్దపల్లి లోని బండారి కుంట, సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో నిల్వ ఉన్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , పెద్దపల్లి లోని బండారి కుంట వద్ద అక్రమంగా నిల్వ ఉన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. 65 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఆటో ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని, ఆటోను పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు. వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు రవీందర్, మహేష్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం: ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే



పెద్దపల్లి క్రైమ్ మిర్రర్.బ్యూరోరామగిరి మండలం సెంటనరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబాకస్ వరల్డ్ బెస్ట్ టీచర్, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత ఏ. గంగాధర్ ఓపెన్ హౌస్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల యొక్క విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి . ఇన్చార్జి రాము .టీచర్స్ ఇందిరా,అనిస,కోమలత, జ్యోతి, స్వాతి,బిందు, సౌజన్య, సౌమ్య మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా మొల్లమాంబ 585 వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ మార్చి 13, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలువేరు కృష్ణ ఆధ్వర్యంలో, తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మరి కుల ముద్దుబిడ్డ మొల్లమాంబ 585 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రి, వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మహాకవి అని కొనియాడారు. మొల్లమాంబ జన్మదినము ను జరుపుకోవడం ఆనందించ దగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు నరసింహ, ఊషయ్య, వెంకటేశం, గాలయ్య, విజయ్ కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్లపై మండలిలో చర్చ

### 2లక్షల వరకు తగ్గించారని తోట ఆరోపణ

### తిప్పికొట్టిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగగా గురువారం మండలిలో ప్రశ్నోత్తరా సమయంలో సామాజిక పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై ఆసక్తికర చర్చ జరిగింది. వివిధ కారణాలతో పెన్షన్లను తొలగించారని, దాదాపు రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని వైసీపీ సభ్యులు తెలిపారు. వైసీపీ హాయంల 13 లక్షల వరకు కొత్త పెన్షన్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధీటైన సమాధానం ఇచ్చారు. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అంటూ మంత్రి గుర్తు చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల పెన్షన్లను కూడా తగ్గించేశారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వివిధ కారణాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు. పేదలకిచ్చే పెన్షన్ల విషయంలో భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ వాళ్ళెవరికి పని చేయవద్దని సీఎం చంద్రబాబే చెప్పారంటూ వ్యాఖ్యలు చేశారు. 14 వేల పెన్షన్లు తగ్గించినట్లు చెబుతున్నారని కానీ.. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే రెండు లక్షల పెన్షన్లు తగ్గించినట్లు అర్థం అవుతుందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇచ్చారా లేదా అని అడిగారు. వైసీపీ హయాంలో ఐదేళ్ళలో 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని రమేష్ తెలిపారు. పెన్షన్ల తొలగింపులో ఏ విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో దివ్యాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కండిషన్ పెట్టారని, 13 పాయింట్లు వెరిఫికేషన్ చేస్తున్నారని అరుణ్ పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇస్తూ.. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అని చెప్పుకొచ్చారు.

# పేదలకు టిడ్కో ఇళ్లు కేటాయించండి

### అసెంబ్లీలో ప్రస్తావించిన పలువురు సభ్యులు

### 7లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు మంజూరు ఇచ్చామన్న నారాయణ



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** టిడ్కో ఇళ్లపై అసెంబ్లీ వేదికగా మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు .. అసెంబ్లీలో టిడ్కో ఇళ్లపై క్వశ్చన్ అవర్‌లో సభ్యులు ప్రశ్నలు వేశారు.. బ్యాంక్ లోన్ కట్టలేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారన్న ఆవేదిన వ్యక్తం చేశారు సభ్యులు మాధవి రెడ్డి.. కొండబాబు.. సింధూర రెడ్డి.. జోగేశ్వర రావు.. లబ్దిదారులకు వెంటనే టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సభ్యులు కోరారు.. వడ్డీలు కట్టలేక.. అటు అద్దె ఇళ్లల్లో ఉండలేక ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు.. ఇక, సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి నారాయణ.. టిడ్కో ఇళ్లపై క్లారిటీ ఇచ్చారు. 7 లక్షలకు పైగా ఇళ్లు టిడ్కోలో మంజూరు అయ్యాయి. 4 లక్షలకు పైగా ఇళ్లకు టెండర్లు పిలిచాం.. వాటిలో గత ప్రభుత్వం కొన్ని ఇళ్లు రద్దు చేసిందని మండిపడ్డారు మంత్రి నారాయణ.. కేవలం గత ప్రభుత్వం 57 వేల ఇళ్ల నిర్మాణం చేసింది.. టిడ్కో ఇళ్లలో మంచి సౌకర్యాలు ఉన్నాయి. రోడ్లు. పార్కులు. స్కూళ్లు.. షాపింగ్ కాంప్లెక్స్ ఇలా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అప్పట్లో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల దగ్గర ఎకనామిక్ ఆక్టివిటీ ఉండాలన్నారు.. 2 ఎకరాలు టిడ్కో ఇళ్ల కాంప్లెక్స్ దగ్గర ఉంచితే అది కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వానికి ఎ÷-లానింగ్ లేదు.. ఇల్లు ఇవ్వకుండానే లోన్ తీసుకున్నారు. 77 వేల మందిపై గత ప్రభుత్వం లోన్ తీసుకుని ఇళ్లు ఇవ్వలేదు.. ప్రస్తుతం ప్రభుత్వం 140 కోట్లు బాంక్ లోన్ కట్టాలి. కొన్ని ఇళ్లను రద్దు చేసి వేరేవారికి గత ప్రభుత్వం ఇచ్చింది. వీటికి సంబంధించి కూడా మార్పులు చేస్తాం అని మంత్రి నారాయణ అన్నారు..

## టిడిపి హత్యను ఛేదించిన పోలీసులు

**మదనపల్లి(క్రైమ్ మిర్రర్):** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ముదినేనివ్వడెప్లలెలో ఈ నెల 2వ తేదీన జరిగిన తెలుగుదేశం పార్టీ నేత తిరుపతి వారాధి (77) హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగిన రోజు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఆ ఘటనపై ఆరా తీశారు. నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలి మంత్రి రాంప్రసాద్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. దీంతో, పోలీసులు ఎట్టకేలకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. సంబేపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన తిరుపతి వారాధి (77) కొన్నేళ్ల క్రితం ముదినేనివ్వడెప్లలె కు వచ్చి స్థిరపడ్డారు. అయితే, గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులు చేసి పెడుతూ వస్తుండేవారు. ఇటీవల ఉపాధి హామీ పథకం కింద 5 లక్షల పనులు చేయించేందుకు కాంట్రాక్టు పనులు దక్కించుకున్నారు. రహదారి నిర్మాణానికి మరో 49 లక్షల విలువైన పని వచ్చిందని స్థానికులకు చెప్పారు. దీంతో అదే గ్రామానికి చెందిన మదనపల్లి చిన్నికృష్ణ, బంగారువాండ్లప్లలెకు చెందిన యోగానందరెడ్డి అలియాస్ ఆనంద్ రెడ్డిలు కాంట్రాక్టు పనుల కోసం పోటీ పడడమే కాకుండా ఎక్కడ నుంచో వచ్చి తమ గ్రామంలో పెత్తనం చెలాయిస్తున్నాడని వారు తిరుపతి వారాధి పై ద్వేషం పెంచుకున్నారు. ఈ నెల 2వ తేదీన మల్లూరమ్మ గుడి వద్ద వేప చెట్టు కింద తిరుపతి వారాధి నిద్రిస్తుండగా చిన్నికృష్ణ, ఆనంద రెడ్డిలు కలిసి బండరాయితో కొట్టి చంపినట్లు తమ విచారణలో తేలిందని రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, ఎస్ఐ భక్తవత్సలం వివరించారు. హత్య కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు.

# వర్సిటీల్లో తప్పు చేయాలంటే భయం పుట్టాలి

### ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం

### అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు

### పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్ హామీ



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జిఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉండాలని సిఎం చంద్రబాబు (అఓ అరజీనిటసజీశిజీశిబీ) భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబ।స ఔజీసజీ ఒనీ।బఠ) అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు. మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్ఛార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఉన్న ఆరోపణల విషయంలో ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఫండ్స్ డైవర్సన్, అక్రమ నియామకాలతో ఏయూను రాజకీయ కార్యాలయంగా ఎలా మార్చారో అందరికి తెలుసునని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 1926లో స్థాపించబడిందని, తాను కూడా యూనివర్సిటీ పూర్వవిద్యార్థినని చెప్పారు. సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టిన రోజు పార్టీలు చేశారని, అడ్మినిస్ట్రేషన్ మ్యాన్యువల్లో ఉన్నట్లు ఆయన ఫాలో అవ్వలేదని, ఇష్టానుసారం అపాయింట్మెంట్ ఇచ్చారని శ్రీనివాసరావు అన్నారు. అతనిని ప్రైవేటు కాలేజీల నుండి తెచ్చి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా జగన్ నియమించారని, కొలిగ్స్ ఎవ్వరయినా లేట్‌గా వస్తే వారికి రూ. 25వేలు ÷న్ వేసేవారని అన్నారు. గతంలో గ్రాడ్యూఏట్ ఎమ్మెల్సి ఎన్నికలు అవుతుంటే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో దసపల్లా హోటల్‌లో మీటింగ్ పెట్టారని అన్నారు. దీనిపై కూడా విచారణ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చక కూడా ఇలాంటి క్రిమినల్స్ విషయంలో ఉదాసీనంగా ఉండడం తగదని అన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీని ప్రసాద్ రెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చాడని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో డబ్బు సంచులు మొదలుకోని అన్ని ఏయూలోనే జరిగాయన్నారు. యూజిసి రూసా నిధులు డిపిఆర్ ప్రకారం కాకుండా కోట్లది రూపాయయలు ఇష్టాను సారం నిధులు డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఉద్యోగాల నుండి తొలగింపబడ్డ వ్యక్తిని బ్యాటిఫికేషన్ డీన్‌గా పెట్టి 80 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, యూనివర్సిటీలోని భారీ వృక్షాలను జగన్ హెలీప్యాడ్‌ల కోసం కొట్టేశారని వీటన్నింటిపై విచారణ జరపాలని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో పరిశోధనలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులను ఇబ్బందులు పెట్టారని,పేద విద్యార్థులకు యూనివర్సిటీని దూరం చేశారని, ఇంకా ప్రసాద్ రెడ్డి గురించి చెప్పాలంటే ఒక రోజు కూడా సరిపోదని.. ఆయనపై విచారణకు టైంబౌండ్ పెట్టి చర్యలు తీసుకోవాలి రామకృష్ణ బాబు డిమాండ్ చేశారు.ఆంధ్రాయూనివిర్సిటీ అనగానే సర్వేపల్లి రాధాకృష్ణన్, సివిరామన్, సరోజిని నాయుడు, నీలం సంజీవరెడ్డిలు గుర్తుకు వస్తారని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. నియామకం జరిగాక స్వామి భక్తితో విగ్రహం పెట్టారని, కార్పోరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులకు బీఫాంలు ఏయూలో ఇచ్చారని, ఇలాంటివి మళ్లీ ఏ యూనివర్సిటీలో రాజకీయ కార్యకలాపాలు లేకుండా ఉండేలా కఠిన చర్యలు ఉండాలని అన్నారు. అన్ని ఆరోపణలపై విజిలెన్స్ విచారణ చేసి కాలపరిమితితో చర్యలు తీసుకోవాలన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం

### టిటిడి ఉద్యోగుల అవినీతిపై సిట్ దృష్టి

### కేసును ఎసిబికి బదిలీ చేయాలని సిట్ దరఖాస్తు

**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీ వారి భక్తులు పవిత్రంగా భావించే.. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ ఘటనలో టీటీడీ ఉద్యోగుల అవినీతిపై సిట్ దృష్టి సారించింది. ఇక, కల్తీ నెయ్యి కేసును ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని సిట్ బృందం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది .. అయితే, సిట్ నిర్ణయంతో టీటీడీ అధికారులో ఆందోళన మొదలైంది.. మార్కెటింగ్ విభాగంలో పనిచేసి ఆక్రమాలుకు పాల్పడిన అధికారులుపై చర్యలకు సిద్ధం అవుతోంది సిట్.. కల్తీ నెయ్యి కేసు విచారణను నెల్లూరు ఏసీబీ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలంటూ సిట్ అధికారులు తిరుపతి 2వ ఏడీఎం కోర్టులో పిటిషన్ వేశారు..తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న ఏఆర్ డెయిరీ నాణ్యత లేని నెయ్యిని సరఫరా చేసిందన్న ఆరోపణలపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రిమినల్ కేసులో స్థానిక 2వ ఏడీఎం కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే కాగా..సిట్ అధికారులు ఈ కేసును నెల్లూరులోని ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ ÷ల్ చేశారు. అయితే, నెయ్యి వినియోగం, నాణ్యత పరీక్షల అంశంలో టీటీడీ పరిస్థితి కాస్త ఇబ్బందిగా మారింది. ఇటీవల ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండటంతో, ప్రసాదాల తయారీకి సకాలంలో నెయ్యి అందించలేకపోతోంది. తిరుమల ల్యాబ్‌లోనే నెయ్యి నాణ్యతను వంద శాతం పరీక్షించే పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని టీటీడీ

# చదువుకోమని మిమ్ములను కొట్టలేం..తిట్టలేం

### అందుకే నాకు నేనే శిక్షించుకుంటున్నా

### గుంజీలు తీసి..విద్యార్థులకు క్షమాపణలు చెప్పిన టీచర్



**విజయనగరం,(క్రైమ్ మిర్రర్):** ఈ రోజుల్లో పెద్దలు, పిల్లలు అనే తేడా లేకుండా.. స్మార్ట్‌ఫోన్లతో గడిపేస్తున్నారు.. టీవీలకు ఎగబడుతున్నారు.. అందేకాదు.. ఉపాధ్యాయుడు మంచి మాటలు చెబితే.. పట్టించుకోవడం తర్వాత సంగతి.. ఎదురు తిరగడం.. మరోవైపు.. మా పిల్లలపై మీరు వ్యవహరించిన తీరు సరిగా లేదంటూ.. పిల్లల తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులను తప్పుబడుతోన్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.. ఈ నేపథ్యంలోనే.. మీకు మేం ఏమీ చేయలేకపోతున్నాం.. అందుకే నన్ను నేనే శిక్షంచుకుంటున్నాను అంటూ.. ఉపాధ్యాయుడుచేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది..ఓ ఉపాధ్యాయుడు గుంజీలు తీయడం, పొర్లు దండాలు పెట్టడం వైరల్‌గా మారిపోయింది.. విజయనగరం జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బొబ్బిలి మండలం పెంటగ్రామలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ ఆవేదన ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. పిల్లలు ఏమీ చదవడం లేదని.. అక్షరం ముక్క కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆ ప్రభుత్వ టీచర్.. మీకు మేము ఏమీ చేయలేకపోతున్నందుకు నాకు నేనుశిక్షించుకుంటున్నానంటూ.. పిల్లలను క్షమాపణ కోరుతూ మేం ఏమి చేయలేం నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రస్తుత రోజుల్లో పిల్లలకు చదువు రాకపోతే వాళ్లకి బుద్ధి నేర్పే పద్ధతిలో మేం చెప్తే మా పైన అధికారులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటున్నారు..


**అందరం కలిసి పిల్లలను బాగుచేద్దాం: వైరల్ వీడియోపై రారా లోకేశ్ స్పందన**

విజయనగరం జిల్లాలో ఓ హెడ్మాస్టర్ విద్యార్థులకు స్టేజ్ పై నుంచి సాష్టాంగ నమస్కారం చేసి గుంజీలు తీసి.. క్షమాపణలు చెప్పిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది.. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు.. హెడ్మాస్టర్ చింత రమణ గారు పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని.. విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వచ్చింది.

# విజయసాయి మొన్నటి వరకు కోటరీలోనే ఉన్నారు

### రాజకీయ నేతలకు కోటరీలు లేవని చెప్పగలమా

### విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ గుడివాడ అమర్‌నాథ్



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** జగన్మోహన్ రెడ్డి కోటరీ అంటే వైసీపీ కార్యకర్తలు మాత్రమేనని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీలో కోటరీ ఉండదో చెప్పాలి.. అది ప్రతీ వ్యవస్థలో భాగం.. మొన్నటి వరకు కోటరీలో వున్న సాయిరెడ్డి వ్యాఖ్యలను ప్రజలు హర్షించరని ఫైర్ అయ్యారు.. విజయసాయిరెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. విజయసాయిరెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన.. మొన్నటి వరకు సాయిరెడ్డి చెప్పిన పూజారుల్లో ఆయన ఒకరు కదా అని ప్రశ్నించారు.. విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత వ్యవసాయం కాదు రాజకీయం చేస్తారనేది అర్థం అయ్యిందన్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన తర్వాత ఇంత కంటే గొప్పగా మాట్లాడతారని భావించలేం అంటూ సాయిరెడ్డిపై సెటైర్లు వేశారు మరొకరి మీద ప్రేమ పుడితేనే మనసులు విరిగిపోతాయి.. రాజీనామా తర్వాత ఇక ఏ రాజకీయ పార్టీలో చేరనని చెప్పిన మాటలకు నిన్నటి వ్యాఖ్యలకు తేడా కనిపించిందన్నారు. 2024లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి వుంటే ఇప్పుడు వెళ్లిపోయిన వాళ్లు.. ఎలాంటి వ్యాఖ్యలు చేసేవాళ్లు.. ఈ విధంగా స్పందించే వాళ్లా..? అని నిలదీశారు.. ప్రతీ మంగళవారం అప్పులు చెయ్యడం కోసం బటన్ నొక్కుతున్నారు.. తప్ప ప్రజలకు మేలు చేసేందుకు మాత్రం చంద్రబాబుకు చేతులు రావడం లేదన్నారు.. ఎన్నికల కోడ్ కారణంగా మా ప్రభుత్వం హయంలో విద్యాదీవెన ఒక్క క్వార్టర్ మాత్రమే పెండింగ్ వుందని అన్నారు. 4 వేల 500 కోట్లు తక్షణం విడుదల చెయ్యాలని తల్లిదండ్రులు, విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో అధికార, విపక్షలతో పాటు ప్రభుత్వ పక్షం అనే టీమ్ ఒకటి

## సన్‌స్క్రీన్ టెస్టర్ – స్మార్ట్ వాటర్ బాటిల్

వేసవిలో మీ చర్మానికి రక్షణ ఉందా? లేదా? అని ఈ బుల్లి సన్‌స్క్రీన్ టెస్టర్ ద్వారా ఇట్టే తెలుసుకోవచ్చు. చిన్న పెన్‌డ్రైవ్‌లా కనిపించే ఈ పరికరం, నిజానికి ఒక ప్రత్యేకమైన కెమెరా. వేసవిలో ఒళ్లంతా చెమటలు పట్టిన తర్వాత, ఈత కొట్టినప్పుడు, రుమాలుతో ముఖం తుడుచుకున్నప్పుడు, రాసుకున్న క్రీమ్స్ చర్మంపై అక్కడక్కడ మిస్ అవుతుంటుంది. అలాంటప్పుడు ఈ చిన్న కెమెరాలో నుంచి చూసినట్లయితే, సన్‌స్క్రీన్ క్రీమ్ రక్షణ తొలగిపోయిన ప్రదేశాలను డార్క్‌గా చూపిస్తుంది. ఇది పూర్తిగా వాటర్ ప్రూఫ్, అల్ట్రా పోర్టబుల్. దీని ధర రూ.10,311 మాత్రమే! వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండటం తప్పనిసరి. పని ఒత్తిడిలో పడి చాలామంది తరచుగా నీళ్లు తాగటం మరచిపోతుంటారు. ఈ స్మార్ట్ వాటర్ బాటిల్‌తో మీరు హైడ్రేటెడ్‌గా ఉండొచ్చు. ఈ బాటిల్ మీరు నీటిని తీసుకోవడాన్ని ట్రాక్ చేస్తుంది. అంతే కాకుండా, అవసరమైనప్పుడల్లా మిమ్మల్ని చల్లబరచడానికి మంచి కూలింగ్ వాటర్‌ను అందిస్తుంది. అలాగే వ్యాయామాలు, హైకింగ్‌లు, బీచ్ దేస్‌కి తీసుకెళ్లడానికి ఈ వాటర్ బాటిల్ చాలా అనువుగా ఉంటుంది. ఇలాంటి బాటిల్స్ మార్కెట్‌లో చాలానే దొరుకుతున్నాయి.



# బోలెడంత షాపింగ్..!



## పదేళ్లలో రూ.1,90,00,000 కోట్లకు రిటైల్

## 2024లో రూ.82,00,000 కోట్ల వ్యయం

**పెరుగుతున్న మధ్యతరగతి, ఆదాయాల్లో వృద్ధి, డిజిటల్ అవగాహన కలిగిన యువ కస్టమర్లు, విస్తరిస్తున్న మహిళా శ్రామిక శక్తి.. ఇంకేముంది బోలెడంత షాపింగ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా వినియోగదార్లు గత ఏడాది రూ.82,00,000 కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేశారు. మన దేశంలోకి విదేశీ కంపెనీల రాక, అలాగే బీటూసీ బ్రాండ్లు వెల్లువెత్తడం, మారుతున్న ప్రజల అభిరుచులతో రిటైల్ మార్కెట్ అంచనాలను మించి రికార్డులను సృష్టిస్తోంది. వచ్చే దశాబ్దంలో భారతీయ రిటైల్ మార్కెట్ ఏటా 8.8 శాతం వృద్ధి చెంది 2034 నాటికి రూ.1,90,00,000 కోట్లు మించిపోనుందని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త నివేదిక వెల్లడించింది.**

**రిటైల్ రంగం పరుగెడుతోంది..**

2014లో రూ.35,00,000 కోట్ల నుంచి వార్షిక ప్రాతిపదికన రిటైల్ రంగం ఏటా 8.9 శాతం దూసుకెళ్లిందంటే కొనుగోలు తీరుతెన్నుల్లో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవచ్చు. జీవనశైలి, వినోదం కోసం చేస్తున్న వ్యయాలు ఏటా 10 శాతం పెరిగాయి. వ్యవస్థీకృత రిటైల్‌లో పెట్టుబడులు 2014%-%2024 మధ్య రెండింతలయ్యాయి. ఈ కాలంలో ఆన్‌లైన్ షాపింగ్‌లో 30 శాతం వృద్ధి నమోదైంది. వినియోగానికి అనుగుణంగా రిటైల్ రంగం పరుగెడుతోంది. భారతదేశ వినియోగ వృద్ధి ఇతర ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ నేపథ్యంలో 2030 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని అంచనా. 32.5 కోట్లుగా ఉన్న గృహాల సంఖ్య 2034 నాటికి 40.7 కోట్లకు చేరుకోనుందని నివేదికలు చెబుతున్నాయి.

**విదేశీ బ్రాండ్లకు సై.. ప్రపంచీకరణ, విదేశీ**

బ్రాండ్ల పట్ల భారతీయులు సాను కూలంగా భావిస్తున్నారు. గ్లోబల్ బ్రాండ్లకై వినియోగ దారుల డిమాండ్‌ను తీర్చడానికి గడిచిన నాలుగు సంవత్సరాల్లో భారత్‌కు 60కిపైగా విదేశీ సంస్థలు ఎంట్రీ ఇచ్చాయి.

**ఆర్థిక స్తోమతనుబట్టి..**

వినియోగదార్ల కొనుగోళ్లను నిర్ణయి స్తున్న అంశాలు ఆర్థిక స్తోమతనుబట్టి మారుతున్నాయి. దిగువ మధ్యతరగతి కస్టమర్లలో అత్యధికుల షాపింగ్‌ను ధర ప్రభావితం చేస్తోంది. మధ్య తరగతి, అధిక ఆదాయ కుటుంబాల్లో ఎక్కువ మంది ఫీచర్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**కొనుగోలు నిర్ణయం ఇలా..**

ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలంటే అత్యధికులు ఆఫ్‌లైన్‌పైనే ఆధారపడుతున్నారు. అంటే ప్రత్యక్షంగా దుకాణాలకు వెళ్లి కావాల్సిన ఉత్పత్తులను చూసి, ముట్టుకుని నిర్ణయం తీసుకుంటున్నారన్న మాట. మిశ్రమ మార్గాలలో అంటే నేరుగా షాప్‌కు వెళ్లి వస్తువులను పరిశీలించి ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టడం లేదా ఆన్‌లైన్‌లో పరిశోధించి ఆఫ్‌లైన్‌లో కొనడం.

**లోకల్‌కే మొగ్గు..**

భారతీయ బ్రాండ్లు, స్థానిక ఉత్పత్తులను కొనడానికి జనం ఇష్టపడుతున్నారు. 2016 నుండి భారత్‌లో 600లపైచిలుకు స్వదేశీ డైరెక్ట్ టు కంజ్యూమర్ (డీటీసీ) బ్రాండ్లు ఉద్భవించాయి.



## రూపాయి పయనమెటు..

### సుంకాల మోతతో కరెన్సీకి మరిన్ని చిల్లులు పడే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 8: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న రక్షణాత్మక చర్యలు ఇతర దేశాల పాలిట శాపంగా మారుతున్నాయి. పలు దేశాలపై ప్రతికూల సుంకాలు విధింపుతథ్యమని హెచ్చరికలు జారీ చేయడంతో ఆయా దేశాలు బెంబేలెత్తుతున్నాయి. ఈ సుంకాల పెంపుతో దేశీయ పెట్రోకెమికల్స్, ఫార్మా ఎగుమతులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి. ఈ దెబ్బకు కరెన్సీ తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. టారిఫ్ సెగతో అనూహ్యంగా అమెరికా కరెన్సీ డాలర్ విలువ బలపడుతుండటంతో దీంతో రూపాయి విలువ మరింత దిగజారుతున్నది. గడిచిన నెల రోజుల్లో డాలర్ విలువ 10 శాతం వరకు బలపడటంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురికావాల్సి వస్తున్నదని, ఇది ఏ మాత్రం మంచిదికాదని, ముఖ్యంగా రూపాయి విలువ మరింత దిగజారుతున్నదని వెల్లడించారు. కరెన్సీ పతనమవుతుండటంతో దిగుమతి చేసుకునే వస్తువులకు అధికంగా చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బలాంటిదని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా దేశీయ వినిమయంలో 80 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు ఇది ఎదురుదెబ్బ. డాలర్ బలపడిన లేదా పతనం చెందిన ఇతర దేశాల కరెన్సీలకు ముచ్చెమటలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాన్ని విధించబోతున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ కంటే భారత్ దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ అధికంగా ఉండటంతో ఇటీవల ట్రంప్ హెచ్చరికలు జారీచేశారు. ఒకవేళ సుంకాలను తగ్గించకపోతే మీమీద ప్రతికార సుంకాలను విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన భారత్..అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న పన్నును తగ్గించేయోచనలో ఉన్నది.

**పసిడి ధరలు కూడా..**

ట్రంప్ దెబ్బతో అతి విలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. ఇదే క్రమంలో బంగారం, వెండి ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం వెండి రూ.93 వేల నుంచి రూ.97 వేల స్థాయిలో కదలాడుతున్నది. త్వరలో కిలో వెండి ఏకంగా రూ.1.15 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నారు. అలాగే రూ.87 వేల స్థాయిలో కదలాడుతున్న బంగారం సమీప భవిష్యత్తులో రూ.90 వేలను తాకే అవకాశాలున్నాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 2,900 డాలర్ల నుంచి 2,940 డాలర్ల స్థాయిలో కదులుతున్నది. ఒకవేళ 3 వేల డాలర్లను దాటితే దేశీయంగా రూ.90 వేల నుంచి లక్షకు చేరుకునే ఆస్కారం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు.

# టెలికాం ఆపరేటర్లకు ఊరట.. ఎస్‌యూసీ ఛార్జీలు మినహాయిపు..?

దేశీయ టెలికాం ఆపరేటర్లకు స్పెక్ట్రమ్ యూసేజ్ ఛార్జీలను మాఫీ చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. ఈ అంశంపై కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ మార్చి 10న భారత టెలికాం విభాగం ఫైనాన్స్ మినిస్ట్రీ అధికారులతో చర్చించబోతున్నట్లు తెలిసింది. దేశ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు కీలకంగా ఉన్న భారత టెలికాం రంగం చాలా కాలంగా ఆర్థిక సవాళ్లతో సతమతమవుతోంది. ఈ తరుణంలో ఇలాంటి నిర్ణయం తీసుకోనుండడం గమనార్హం.

**ఎస్‌యూసీ అంటే ఏమిటి?**

స్పెక్ట్రమ్ వినియోగ ఛార్జీలు(ఎస్‌యూసీ)..రేడియో ఫ్రీక్వెన్సీలను ఉపయోగించడానికి టెలికాం ఆపరేటర్లు ప్రభుత్వానికి చెల్లించే రుసుము. ఆపరేటర్ల సర్దుబాటు స్థూల ఆదాయం (ఏజీఆర్)లో ఈ ఛార్జీలను కొంత శాతంగా లెక్కిస్తారు. కొన్నేళ్లుగా ఎస్‌యూసీ టెలికాం కంపెనీలకు ఆర్థిక బాధ్యతగా ఉంటోంది. ఇది వాటి లాభదాయకతను, నిర్వహణ సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. దీన్ని మాఫీ చేస్తే వీటి లాభాలు పెరుగుతాయనే వాదనలున్నాయి.

**రూ.5,000 కోట్ల ఆర్థిక ఉపశమనం**


2022 వేలానికి ముందు కొనుగోలు చేసిన స్పెక్ట్రమ్‌కు ఈ మాఫీని వర్తింపజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే టెలికాం ఆపరేటర్లకు సుమారు రూ.5,000 కోట్ల ఆర్థిక ఉపశమనం లభించనుంది. 2022 వేలం తర్వాత కొనుగోలు చేసిన స్పెక్ట్రమ్‌పై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) ఇప్పటికే ఎస్‌యూసీను తొలగించింది. దాంతో గతంలో కేటాయించిన దానిపై ఈ మినహాయింపు కీలకంగా మారనుంది.

**టెలికాం రంగంపై ప్రభావం ఇలా..**

ఈ మాఫీ టెలికాం ఆపరేటర్లపై ఆర్థిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికతలో ఎక్కువ పెట్టుబడులు పెట్టడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఆర్థిక భారాలు తగ్గడంతో టెలికాం కంపెనీలు తమ నెట్‌వర్క్‌లను విస్తరించడం, కనెక్టివిటీని మెరుగుపర్చుకోవడంపై దృష్టి సారించవచ్చు. ఈ రంగంలో ఆరోగ్యకరమైన పోటీని, సృజనాత్మకతను ప్రోత్సహించే అవకాశం ఉంటుంది.

**లబ్ధిదారులు ఎవరంటే..**

రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రధాన టెలికాం సంస్థలు ఈ మాఫీ వల్ల గణనీయంగా ప్రయోజనం పొందనున్నాయి. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌కు రూ.1,100 కోట్లు చొప్పున ఆదా అవుతుందని అంచనా. వొడాఫోన్ ఐడియాకు సుమారు రూ.2,000 కోట్ల ఉపశమనం లభించవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.